**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
**తేది : 06 ఫిబ్రవరి, 2019.**

**గ్రామ పంచాయితీలకు ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలను ఏర్పాటు చేయాలి.**

గ్రామ పంచాయితీలకు వెంటనే ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలను ఏర్పాటు చేయాలని సిపిఐ(యం) ఆంధ్రప్రదేశ్ కమిటీ డిమాండ్ చేస్తున్నది. పంచాయితీ పాలకవర్గాల పదవీకాలం గత ఏడాది ఆగస్టు 1తో ముగిసినా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా ప్రత్యేక అధికారుల పాలనను తెచ్చింది. ప్రత్యేక అధికారుల పాలన తొలగించి 2019 జనవరి 22లోపు పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినా ప్రత్యేక అధికారుల పాలన రద్దు చేసిందే తప్ప ఎన్నికలు జరపడం లేదు. ఇది పూర్తిగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. పాలకవర్గాలు, ప్రత్యేక అధికారులు లేకపోవడంతో గ్రామీణ ప్రజలకు అత్యవసర సేవలు, మౌలిక సదుపాయాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీల అధికారాలు నిర్వీర్యం చేసి స్థానిక సంస్థలకు రాజ్యాంగం కేటాయించిన హక్కులకు భంగం కలిగించింది. ఇది రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధం. గ్రామీణ ప్రజల సంక్షేమం కోసం వెంటనే గ్రామ పంచాయితీలకు ఎన్నికలు నిర్వహించాలి. పంచాయితీ ఎన్నికలు నిర్వహించేవరకు తాజా మాజీ గ్రామ పంచాయితీ పాలకవర్గాన్ని ఆపద్ధర్మ పాలకవర్గంగా కొనసాగించాలని కోరుతున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి